నీకంటే తక్కువ తెలిసినవ్యక్తిని సంప్రదిస్తావా? నీపై ఎవరైనా దాడి చేస్తున్నప్పుడు సహాయం కొరకు బలహీనమైనవ్యక్తిని ఆశ్రయిస్తావా? ఎంతమాత్రం కాదు! శక్తిలో సామర్ధ్యతలో నైపుణ్యతలో నీకంటే ఎక్కువున్న వ్యక్తిని ఆశ్రయిస్తావు.

**Key Term**

# כנגד

***k'negedu***

ఎజర్ దేవుని గుణగణాలను జ్ఞాపకము చేయుచున్నది. దేవుడు రక్షకుడుగాను, సంరక్షకుడుగాను, సహాయకుడుగాను, అపాయం నుండి కాపాడువాడుగాను వున్నాడు. బలహీనులైనవారికి దేవుడు ఘనతను బలమును అనుగ్రహించు వాడుగా వున్నాడు. దేవుడు తన కొరకు వుపయోగించుకొనిన ఈ పదమునే స్త్రీని గూర్చి మాట్లాడే సమయములో వాడాడు!

హెబ్రీభాషలో ఈ పదానికి అనుగుణముగా ***K'NEGEDU*** **"నెజ్డు"** అనే మరో పదము వున్నది. 'నెజ్డు' అనే ఈపదము 'నెజ్డ్' అనే మూలధాతువు నుండి వచ్చింది. ఈ 'నెజ్డ్' కి "ఎదుట, దృష్టిలో, ఎదురుగా, ప్రతిరూపం వంటి అర్ధాలున్నాయి. పదములో కనిపించే మొదటి అక్షరము 'కె' ని బట్టి "పోలి, వలె, ప్రకారంగా" అనే అర్ధాలు కూడా వస్తున్నాయి. కావున ఎజెర్, ***K'NEGEDU*** ద్వారా కొంతవరకు మార్పుచేయబడి దేవుని సంపూర్ణ అన్యోన్యతను బయలుపరిచింది.

## *K'NEGEDU* = EQUAL, LIKE A MIRROR
## *K'NEGEDU* = అద్దము వంటిది

దేవుడు స్త్రీని సృష్టించి ఆమె పురుషునికి అనుగుణమైన బలమును లేక శక్తిని సమకూర్చేలా వుండనుద్దేశించాడు. వారిద్దరిలో సమాంతరస్తితి అనేది వున్నది. స్త్రీ నాసిరకమైనదిగాను, బలహీనమైన దిగాను, తక్కువస్తితిగలదిగాను, పరిమితమైనదిగాను అధికారములో పురుషుని కంటే తక్కువైనదిగా వున్నట్లు వాక్యభాగాలెక్కడ చెప్పుటలేదు. ప్రపంచవ్యాప్తమైన పరచర్య నిమిత్తము దేవుడు స్త్రీ పురుషులను ఎంతో శక్తివంతమైన ప్రతిరూపాలుగా సృష్టించాడు.